# హర్షిత్ ఇనిస్టిట్యూట్

చుట్టుగుంట, ఏలూరు రోడ్, విజయవాడ-4. Cell : 9160419854, 9030450459 www.harshithinstitute.in

ఉచిత Online Exams కొరకు www.99vidya.com

## INDIAN POLITY

### భారత సమాఖ్య వ్యవస్థ - కేంద్ర రాష్ట్ర సంబంధాలు

**1) కింది వాటిలో ఏడో షెడ్యూల్‌లోని కేంద్ర జాబితాలో ఉన్న అంశం?**

1) గనులు, చమురు క్షేత్రాల్లో పనిచేసే శ్రామికులు, వారి భద్రతను క్రమబద్ధీకరించడం.
2) వ్యవసాయం 3) మత్స్య పరిశ్రమ
4) ప్రజా ఆరోగ్యం

**2) కింది వివరాలను పరిశీలించండి?**

1) దేశ ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర జాబితాలోని అంశంపై పార్ల మెంటు చట్టం చేసేందుకు తీర్మానం చేసే అధికారం రాజ్యసభకు మాత్రమే ఉంది.
2) అత్యవసర పరిస్థితి విధించడానికి సంబంధించిన తీర్మానాలను లోక్‌సభ మాత్రమే ఆమోదిస్తుంది.
ఎ) 1 మాత్రమే సరైనది బి) 2 మాత్రమే సరైనది
సి) రెండూ సరైనది డి) రెండూ సరికావు

**3) భారత రాజ్యాంగం ప్రకారం క్రింద పేర్కొన్న జతల్లో ఏది సరైనది కాదు?**

1) అడవులు - ఉమ్మడి జాబితా
2) స్టాక్ ఎక్ఛేంజ్ - ఉమ్మడి జాబితా
3) పోస్టాఫీస్ సేవింగ్స్ - కేంద్ర జాబితా
4) ప్రజా ఆరోగ్యం - రాష్ట్ర జాబితా

**4) క్రింది వ్యాఖ్యలను పరిశీలించండి?**

1) భారత ప్రణాళికలను నిర్ణయించే అత్యున్నత సంస్థ భారత ప్రణాళికా సంఘం.
2) ప్రణాళిక సంఘం కార్యదర్శి జాతీయాభివృద్ధి మండలి కార్య దర్శిగా కూడా ఉంటారు.
3) ఏడో షెడ్యూల్‌లోని ఉమ్మడి జాబితాలో క్రీడలు చేర్చారు.
పైన పేర్కొన్న వ్యాఖ్యల్లో సరైనవి.
ఎ) 1, 2 బి) 2, 3
సి) 2 మాత్రమే డి) 3 మాత్రమే

**5) రాష్ట్ర ప్రభుత్వాలు తమ కార్య నిర్వహణాధికారాన్ని కేంద్ర కార్య నిర్వహణాధికారికి ఎటువంటి అవరోధం, ప్రమాదం ఏర్పడని విధంగా మాత్రమే వినియోగించుకోవాలని తెలియజేసే అధికరణం?**

1) 257 2) 258 3) 355 4) 356

**6) కేంద్ర ప్రభుత్వం చేత విధించబడి, వసూలు చేయబడి రాష్ట్రాలకు ఇవ్వబడే పన్ను ఈ క్రింది వానిలో ఏది?**

1) ఎగుమతి, దిగుమతి సుంకాలు
2) స్టాంపు డ్యూటీ
3) ఆదాయపు పన్ను
4) రైలు ఛార్జీలపై విధించే పన్ను

**7) శాంతి భద్రతలు ఏ జాబితాకు చెందినవి?**

1) రాష్ట్ర జాబితా 2) కేంద్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) ఏదీకాదు

**8) అవశిష్ట అధికారం కలిగినది?**

1) కేంద్రం 2) రాష్ట్రం
3) రాష్ట్రపతి 4) ప్రధానమంత్రి

**9) భారత సమాఖ్యకూ, అమెరికా సమాఖ్యకూ గల సాధారణ లక్షణం ఏది?**

1) ఏక పౌరసత్వం
2) రాజ్యాంగంలో మూడు జాబితాలు
3) ద్వంద్వ న్యాయ వ్యవస్థ
4) రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించేందుకు ఒక సమాఖ్య న్యాయ వ్యవస్థ

**10) భారత రాజ్యాంగం సమాఖ్యపూరితమని తెలియజేయునది?**

1) లిఖిత, ధృఢ రాజ్యాంగము
2) స్వతంత్ర న్యాయవ్యవస్థ
3) కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన
4) పై అన్నియు

**11) భారతదేశంలోని రాష్ట్రాల మధ్య సహకారం సమన్వయాలకు ఉన్న రాజ్యాంగేతర, చట్టపరంకాని సాధనాలు ఏవి?**

1) జాతీయాభివృద్ధి మండలి
2) గవర్నర్ల సమావేశం
3) మండల కౌన్సిళ్ళు
4) అంతరాష్ట్ర మండలి
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 3, 4 డి) 4

**12) ఆదాయపు పన్ను విధింపు, వసూలు, పంపిణీకి సంబంధించి కింది వాటిలో ఏది సరైనది?**

1) కేంద్రం విధించి, వసూలు చేసి, ఆ మొత్తాన్ని కేంద్రం, రాష్ట్రాల మధ్య పంపిణీ చేస్తుంది.
2) అన్ని పన్నులు కేంద్రం విధించి, వసూలు చేసిన మొత్తాన్ని తానే పొందుతుంది.
3) అన్ని పన్నులు కేంద్రం విదించి, వసూలు చేసిన మొత్తాన్ని రాష్ట్రాలకు పంపిణీ చేస్తుంది.
4) ఆదాయపు పన్నుపై వసూలు చేసిన సర్‌ఛార్జీని మాత్రం కేంద్రం రాష్ట్రాల మధ్య పంపిణీ చేస్తుంది.

**13) ఈ క్రింది వారిలో ఎవరిని భారత ప్రభుత్వ సివిల్ సర్వీస్ ముఖ్య అధికారిగా భావించవచ్చు?**

1) హోం శాఖ కార్యదర్శి
2) క్యాబినెట్ కార్యదర్శి
3) సిబ్బంది శాఖా కార్యదర్శి
4) ప్రధాన మంత్రి కార్యదర్శి

**14) భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాలనా సంస్కరణల కమీషన్ మొదటి అధ్యక్షుడెవరు?**

1) గుల్జారీలాల్ నందా 2) టి.టి. కృష్ణమాచారి
3) మొరార్జీ దేశాయ్ 4) ఇందిరాగాంధీ

**15) ఈ క్రింది వానిలో దేనిపై ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకరణ 311 కింద ఇవ్వబడిన సంరక్షణ వర్తించదు?**
1) సస్పెండ్ చేయునప్పుడు
2) హెూదా తగ్గించినప్పుడు
3) తీసివేసినప్పుడు
4) బర్తరఫ్ చేసినప్పుడు

**16) కేంద్ర, రాష్ట్ర సంబంధాల అధ్యయనం కొరకు కేంద్ర ప్రభుత్వం నియమించిన కమీషన్ అధ్యక్షుడెవరు?**
1) జస్టిస్ ఎం.ఎం. పూంచి
2) వి.కె. దుగ్గల్
3) ధీరేంద్ర సింగ్ 4) మాధవీ మీనన్

**17) జంతు హింస నిషేధం రాజ్యాంగంలోని ఏ జాబితాలో ఉంది?**
1) యూనియన్ జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశేషాధికారాలు

**18) భారత సమాఖ్య విధానంను ఏకకేంద్ర విధానంగా ఎప్పుడు మార్చ వచ్చు?**
1) ఆ విధంగా చేయాలని పార్లమెంటు నిశ్చయించినపుడు
2) ఆ మేరకు రాష్ట్ర శాసనసభ ఒక తీర్మానం రూపొందించుకున్న పుడు
3) సాధారణ ఎన్నికల సమయంలో
4) జాతీయ అత్యవసర పరిస్థితి యందు

**19) అఖిల భారత సర్వీసులను ముఖ్యంగా ఐ.ఏ.ఎస్. ఐ.పి.ఎస్.లను రద్దు చేయాలని సిఫార్సుచేసిన కమిటీ ఏది?**
1) కాకా కలేల్కర్ కమీషన్ 2) ఖేర్ కమీషన్
3) రాజమన్నార్ కమీషన్ 4) సర్కారియా కమీషన్

**20) భారత సమాఖ్య ఏ విధంగా ఏర్పడింది?**
1) ఫెడరేషన్ బై ఇంటిగ్రేషన్
2) ఫెడరేషన్ బై డిస్ఇంటిగ్రేషన్
3) 1 మరియు 2
4) ఏదీకాదు

**21) భారత సమాఖ్య విశిష్ట లక్షణం?**
1) ఏక కేంద్ర లక్షణాలు గల సమాఖ్య
2) సమాఖ్య లక్షణాలు గల ఏక కేంద్రం
3) బలమైన రాష్ట్రాలు ఉన్న సమాఖ్య
4) అర్థ సమాఖ్య

**22) మొట్టమొదటి సారిగా భారతదేశంలో సమాఖ్య ఎప్పుడు ప్రవేశ పెట్టాడు?**
1) 1950 2) 1947 3) 1935 4) 1946

**23) ఈ క్రింది వాటిలో ఏది సరిగా జతపరచబడలేదు?**
1) కేంద్ర జాబితా - 97 అంశాలు
2) రాష్ట్ర జాబితా - 66 అంశాలు
3) ఉమ్మడి జాబితా - 46 అంశాలు
4) అవశిష్ట జాబితా - 52 అంశాలు

**24) కేంద్ర రాష్ట్ర సంబంధాల్లో ఏ అంశాన్ని మునిసిపల్ సంబంధాలుగా పేర్కొంటారు?**
1) రాష్ట్ర శాసన సంబంధమైన విషయాల్లో కేంద్ర నియంత్రణ
2) రాష్ట్ర ఆర్థిక విషయాల్లో కేంద్ర నియంత్రణ
3) రాష్ట్ర పరిపాలనలో కేంద్ర నియంత్రణ
4) పైవన్నీ

**25) ఈ క్రింది వాటిలో భారత రాజ్యాంగంలోని సమాఖ్య విరుద్ధ లక్షణాలు?**
1) అఖిల భారత సర్వీసులు
2) ఏకీకృత న్యాయవ్యవస్థ
3) అవశిష్ట అధికారాలు కేంద్రానికి ఇవ్వడం
4) పైవన్నీ

**26) ఈ క్రింది వాటిలో ఉమ్మడి జాబితాలో గల అంశాలు?**
1) క్రిమినల్ లా 2) సాంఘిక భద్రత
3) ఆర్థిక సాంఘిక ప్రణాళికలు
4) పైవన్నీ

**27) సాధారణ పరిస్థితుల్లో పార్లమెంటు రాష్ట్ర జాబితాలో ఎప్పుడు చట్టాలు చేస్తుంది?**
1) రెండు రాష్ట్ర శాసనసభలు తీర్మానం ద్వారా కోరినప్పుడు
2) రాజ్యసభ ప్రత్యేక తీర్మానం ద్వారా అవసరాన్ని గుర్తించి నప్పుడు
3) అంతర్జాతీయ ఒప్పందాలను అమలు చేయు సందర్భంలో
4) పైవన్నీ

**28) ఈ క్రింది వాటిలో ఏది సరిగా జతపరచబడలేదు?**
1) అవశిష్ట అధికారాలు - ప్రకరణ 248
2) అంతర్ రాష్ట్ర నదీజలాల ట్రిబ్యునల్ -ప్రకరణ 262
3) అంతర్ రాష్ట్ర మండలి - ప్రకరణ 263
4) ఆర్థిక సంఘం - ప్రకరణ 249

**29) సమాఖ్యకు ఎటువంటి రాజ్యాంగం ఉండాలి?**
1) లిఖిత 2) అలిఖిత
3) ధృఢ
4) ఏ తరహా రాజ్యాంగమైనా వుండవచ్చు

**30) కేంద్ర ఇచ్చే ఆదేశాలను రాష్ట్రాలు పాటించకపోతే ఏ నిబంధన ప్రకారం రాష్ట్రాలపైన చర్య తీసుకోబడుతుంది.?**
1) 257 2) 356 3) 365 4) పైవన్నీ

**31) 'భారతదేశం సమాఖ్య లక్షణాలుగల ఏక కేంద్రము కాని, ఏక కేంద్ర లక్షణాలు కల సమాఖ్యకాదు' అని పేర్కొన్నది?**
1) ఐవర్‌జెన్నింగ్స్ 2) బి.ఆర్. అంబేద్కర్
3) కె.సి. వేర్ 4) ఎవరూకాదు

**32) జోనల్ కౌన్సిల్స్ (ప్రాంతీయ మండలాలు) ని ఏ చట్టం ద్వారా ఏర్పాటు చేశారు?**
1) జోనల్ కౌన్సిల్స్ చట్టం
2) రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం
3) స్టేట్ కౌన్సిల్ చట్టం
4) ఏదీకాదు

**33) జోనల్ కౌన్సిల్స్‌కు ఉమ్మడి అధ్యక్షుడిగా ఎవరు వ్యవహరిస్తారు?**
1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి
3) కేంద్ర హెూం మంత్రి
4) ఉపరాష్ట్రపతి

**34) విద్యుచ్ఛక్తి ఏ జాబితాలో ఉంది?**
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట జాబితా

35) కేంద్ర రాష్ట్ర సంబంధాలను సమీక్షించడానికి తమిళనాడు ప్రభుత్వం 1969లో నియమించిన కమిటీ?
1) సర్కారియా కమిటీ 2) రాజమన్నార్ కమిటీ
3) సంతానం కమిటీ 4) ఏదీకాదు

36) మొట్టమొదటి ఆర్థిక సంఘం అధ్యక్షులు?
1) కె.సి. నియోగి 2) కె. సంతానం
3) కె.బ్రహ్మానంద రెడ్డి 4) యన్.కె.పి. సాల్వే

37) ఈ క్రింది వాటిలో ఏ పన్ను కేంద్రం విధిస్తే రాష్ట్రాలు వసూలు చేసి, రాష్ట్రాలే తీసుకుంటాయి?
1) స్టాంప్ డ్యూటీ 2) ఎక్సైజ్ డ్యూటీ
3) కార్పోరేషన్ డ్యూటీ 4) పైవన్నీ

38) ఈ క్రింది వాటిలో ఏది సమాఖ్య విరుద్ధమైన సంస్థ?
1) ప్రణాళిక సంఘం
2) జాతీయ అభివృద్ధి మండలి
3) అంతర్ రాష్ట్ర మండలి
4) ప్రాంతీయ మండలాలు

39) ఈశాన్య మండలాన్ని ఏ సం.లో ఏర్పాటు చేశారు?
1) 1956 2) 1971 3) 1972 4) 1975

40) భారత సమాఖ్యను సహకార సమాఖ్యగా అభివర్ణించినది?
1) గ్యాన్ ఆస్టిన్ 2) పి.జి. నెహ్రూ
3) కె.సి. వేర్ 4) డా. రాజేంద్రప్రసాద్

41) 1976 సం. 42 రాజ్యాంగ సవరణ ద్వారా ఉమ్మడి జాబితాలోకి చేర్చిన అంశాలు?
1) విద్య 2) అడవులు
3) కుటుంబనియంత్రణ
4) పైవన్నీ

42) కేంద్ర, రాష్ట్ర సంబంధాలను సమీక్ష చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆర్. యస్. సర్కారియా కమీషన్‌ను ఎప్పుడు నియమించారు, ఎప్పుడు నివేదికను సమర్పించారు?
1) 1983, 1988 2) 1984, 1989
3) 1983, 1986 4) 1985, 1990

43) కేంద్రం నుంచి రాష్ట్రాలకు లభించే ప్రణాళికా సహాయం ఏ ఫార్ములా ఆధారంగా బదిలీ అవుతుంది?
1) గాడ్గిల్ ఫార్ములా 2) లక్డవాలా
3) ఉన్నతవ్ 4) సెతల్‌వాద్

44) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా విధించే పన్ను?
1) అమ్మకపు పన్ను 2) ఆదాయపు పన్ను
3) ఎక్సైజ్ డ్యూటీ 4) ఏదీకాదు

45) కేంద్రమే విధించి, కేంద్రమే వసూలు చేసి, వసూలు చేసిన మొత్తాన్ని రాష్ట్రాలకు ఇచ్చే పన్నులు?
1) ప్రకటనలపై పన్ను
2) రైల్వే చార్జీలపై పన్ను
3) అంతర్ రాష్ట్ర రవాణాపై పన్ను
4) పైవన్నీ

46) కేంద్ర రాష్ట్రాల మధ్య విభజించబడే పన్నులు?
1) సెంట్రల్ ఎక్సైజ్ 2) ఆదాయపు పన్ను
3) కార్పోరేషన్ పన్ను 4) 1 మరియు 2

47) ఈ క్రింది వాటిలో ప్రత్యక్ష పన్ను కానిది?
1) ఆదాయపు పన్ను 2) కార్పోరేషన్ పన్ను
3) సంపద పన్ను 4) సెంట్రల్ ఎక్సైజ్

48) కేంద్ర ప్రణాళికా సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 2) 1952 3) 1953 4) 1954

49) జాతీయ అభివృద్ధి మండలిని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1952 2) 1962 3) 1972 4) 1982

50) ఈ క్రింది వాటిలో ప్రధాన మంత్రి దేనికి అధ్యక్షుడుగా ఉంటారు?
1) ప్రణాళికా సంఘం
2) జాతీయ సమగ్రతా మండలి
3) జాతీయ రక్షణ మండలి
4) పైవన్నీ

51) దేశంలో అత్యున్నత విధాన నిర్ణాయక మండలి ఏది?
1) పార్లమెంటు
2) జాతీయ అభివృద్ధి మండలి
3) ప్రణాళికా సంఘం
4) ఏదీకాదు

52) సమాఖ్య ముఖ్య లక్షణం?
1) అధికార పృథక్కణ 2) అధికణ విభజన
3) అధికార బదలాయింపు
4) పైవన్నీ

53) ఈ క్రింది వాటిలో కేంద్ర రాష్ట్ర సంబంధాలను సమీక్షించడానికి సంబంధించిన కమిటీ?
1) ఆర్.యస్. సర్కారియా
2) రాజమన్నార్
3) ఎం.ఎం. పూంచీ కమీషన్
4) పైవన్నీ

54) ప్రణాళికా సంఘం విధి కానిది?
1) పంచవర్ష ప్రణాళికలను రూపొందించడం
2) దేశంలో మానవ, ఇతర వనరులను అంచనా వేయడం
3) రాష్ట్ర ప్రణాళికలను ఆమోదించడం
4) ప్రణాళికా అమలును సమీక్షించడం

55) కేంద్ర రాష్ట్రాల అధికార విభజన వివాదాలు పరిష్కరించేందుకు ఉపయోగించే సూత్రాలు?
1) డాక్ట్రిన్ ఆఫ్ కలరబుల్ లెజిస్లేషన్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఇంప్లైడ్ పవర్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ హార్మోనియస్ కన్‌స్ట్రక్షన్
4) పైవన్నీయు

56) ప్రభుత్వ విత్తంపై పార్లమెంటు నియంత్రణ చేసే పద్ధతి?
1) బడ్జెట్ 2) అనుమతి ఉపక్రమణ బిల్లు
3) ఆర్థిక బిల్లు 4) పైవన్నియు

57) కేంద్ర సంఘటిత నిధి నుండి నిధులను తీసుకునేందుకు ఎవరు ప్రతిపాదన చేయాల్సి ఉంటుంది?
1) రాష్ట్రపతి 2) పార్లమెంటు
3) కేంద్ర ఆర్థిక మంత్రి
4) కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్

58) కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలు దేనిపైన ఆధారపడతాయి ?

1) రాజ్యాంగ ప్రకరణలు
2) సాంప్రదాయాలు, వాడుకలు
3) న్యాయస్థానాల వ్యాఖ్యానాలు
4) సంప్రదింపులు, చర్చలు

ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 3
సి) 3, 4 డి) 1, 3, 4

59) ఈ క్రింది ఏ కమిషన్ కేంద్ర రాష్ట్రాల సంబంధాలను సమీక్ష చేయలేదు?

1) ఎం.ఎన్.పుంచీ 2) రాజమన్నార్
3) సర్కారియా 4) దంత్‌వాలా

60) ఈ క్రింది ఏ అంశాలు రాష్ట్ర జాబితాలోకి రావు?

1) శాంతి భద్రతలు 2) మైనింగ్
3) జైళ్ళు 4) క్రిమినల్ ప్రొసీజర్స్

61) కేంద్ర రాష్ట్రాల మధ్య వివాదాలకు కారణం కానిది?

1) గవర్నర్ల నియామకం
2) రాష్ట్రపతి పాలన
3) గ్రాంట్ల మంజూరు 4) అఖిల భారత సర్వీసులు

62) సహకార సమాఖ్య అనగా?

1) రాష్ట్రాల ప్రాధాన్యతలు గుర్తించడం
2) కేంద్రం పై ఆధారపడడం
3) రాష్ట్రాలు అడిగిన సహాయాన్ని కేంద్రం అందిచడం
4) పరస్పర ఆధార మరియు ప్రాధాన్యతలు

63) సహకార సమాఖ్యను పెంపొందించే ప్రకరణలు?

1) ప్రకరణ 252 2) ప్రకరణ 258
3) ప్రకరణ 258A 4) పైవన్నియు

64) కేంద్ర బడ్జెట్ లోక్‌సభ చేత తిరస్కరించబడితే?

1) బడ్జెట్‌ను మార్పు చేసి తిరిగి ప్రవేశపెడతారు
2) కేంద్ర ఆర్థిక మంత్రి రాజీనామా చేస్తారు
3) ప్రధాన మంత్రి మరియు మంత్రి మండలి రాజీనామా చేస్తుంది.
4) రాష్ట్రపతి నిర్ణయం మేరకు పరిస్థితి ఉంటుంది.

65) క్రింది వాటిలో ఏది సరిగా జత పరచబడలేదు?

1) అడవులు- ఉమ్మడి జాబితా
2) క్రీడలు - రాష్ట్ర జాబితా
3) ప్రజారోగ్యం - రాష్ట్ర జాబితా
4) లాటరీలు - ఉమ్మడి జాబితా

| భారత సమాఖ్య వ్యవస్థ – కేంద్ర రాష్ట్ర సంబంధాలు - KEY |
|---|

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 1 | 2) 1 | 3) 2 | 4) 1 | 5) 1 | 6) 4 | 7) 1 | 8) 1 | 9) 4 | 10) 4 | 11) 4 | 12) 1 | 13) 2 |
| 14) 3 | 15) 1 | 16) 1 | 17) 2 | 18) 4 | 19) 3 | 20) 3 | 21) 1 | 22) 3 | 23) 4 | 24) 3 | 25) 4 | 26) 4 |
| 27) 4 | 28) 4 | 29) 3 | 30) 3 | 31) 3 | 32) 2 | 33) 3 | 34) 3 | 35) 2 | 36) 1 | 37) 1 | 38) 1 | 39) 2 |
| 40) 1 | 41) 4 | 42) 1 | 43) 1 | 44) 4 | 45) 4 | 46) 1 | 47) 4 | 48) 1 | 49) 1 | 50) 4 | 51) 2 | 52) 2 |
| 53) 4 | 54) 4 | 55) 4 | 56) 4 | 57) 2 | 58) 1 | 59) 4 | 60) 4 | 61) 4 | 62) 4 | 63) 4 | 64) 3 | 65) 4 |

హాసిక్ష ఇన్స్టిట్యూట్